
Author Of Highest
Number Of Novels
In Telugu
సూర్యదేవర
రామ్ మోహన రావు
సంభవం

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి

100 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత

**The Number One Best Selling Author**


# సూర్యదేవర రామ్మోహనరావు


# సంభవం


మధుప్రియ పబ్లికేషన్స్

మాచవరం • విజయవాడ - 520 004

# SAMBHAVAM

(Direct Novel)

By

**SURYADEVARA RAM MOHANA RAO**

Sri Venkata Anantha Sai Nilayam

Flat No.63, Road No.71

Navanirman Colony, Jubilee Hills

Hyderabad - 500 096

E-mail : suryadevaranovelist@gmail.com

www.suryadevararammohanrao.com

www.suryadevaranovelist.com.

Published by :

**MADHU PRIYA PUBLICATIONS**

Machavaram, Vijayawada - 520 004

Phone : 0866 - 2431969

Edition : **2013**

Price :

**Rs. 110-00**

Cover Design :

**DURGA RAO**

Printers :

**AKSHARAM OFFSET PRINTERS**

Vijayawada - 2

మనిషి చనిపోగానే క్రయోనికల్‌గా అతని శవాన్ని సస్పెండ్ చేసి, అత్యంత జాగ్రత్తగా భద్రపరిచి, తిరిగి అతడ్ని బ్రతికించేందుకు చేస్తున్న అద్భుత శాస్త్ర పరిశోధనలపై వెలువడిన మొట్టమొదటి నవల-

# సంభవం

మృత్యువుని జయించటానికి ప్రపంచ వ్యాప్తంగా, అతి రహస్యంగా జరుగుతున్న శాస్త్ర పరిశోధనలపై వెలువడిన తొలి నవల-

## సంభవం

చనిపోయిన మనిషి శరీరాన్ని భద్రపరిచి ప్రాణం పోయగలిగే అవకాశం సైన్స్‌కి లభించినప్పుడు ఆ ప్రాణిలోకి పూర్వపు ఆత్మే ప్రవేశిస్తుందా? లేక కొత్త ఆత్మ ప్రవేశిస్తుందా?

ట్రిలియన్ డాలర్ల ప్రశ్న...

జాతస్యహి ధృవో మరణం...

పుట్టినవాడు గిట్టక మానడు

ధృవో జననం మృతస్యచ...

గిట్టినవాడు తిరిగి పుట్టక మానడు

అని చెప్పిన శ్రీ కృష్ణభగవానుడి గీతోపదేశానికి సైన్స్ విసురుతున్న సవాల్ ఎలాంటిది...? అది సవాలా? లేక సైన్స్ చేసే ప్రేలాపనా?

ఆద్యంతం ఉత్కంఠతో చదివించే అద్భుతమైన నవల-

### సంభవం

మీ అభిమాన రచయిత

సూర్యదేవర రామ్‌మోహనరావు మరో సంచలనాత్మక నవల-

# సూర్యదేవర రామ్‌మోహనరావు
# 1985 నుంచి 2012 వరకు రాసిన నవలలు

1. శతపత్ర
2. రెండోసారి కూడా నిన్నే ప్రేమిస్తా
3. కాలచక్ర హోమం
4. కృతయుగ్
5. గాడ్స్ ఓన్ ప్లాన్
6. వశీకరణ యజ్ఞం
7. మృత్యుంజయుడు
8. త్రికాలయజ్ఞం
9. మాయ
10. మనీ.. మనీ.. మనీ
11. ప్రేమ.. ఆకర్షణ.. మోహం..
12. అహో! విక్రమార్క
13. క్రిమినల్స్
14. అక్షరయజ్ఞం
15. వ్యూహం
16. మోడల్
17. మనోయజ్ఞం
18. ఏ దేశమేగినా...
19. నువ్వక్కడ... నేనిక్కడ...
20. నన్ను ప్రేమించిన అపరచితుడు
21. పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయి
22. మేమూ ప్రేమించుకున్నాం
23. మాయావి
24. ఫాలాక్షుడు
25. సౌందర్య లహరి
26. మనోగతం
27. వాస్తవం నుంచి వాస్తవంలోకి...
28. ఆమెది ఒంటరి పోరాటం
29. ముక్తేశ్వరి పునరాగమనం
30. ప్లే
31. సక్సెస్
32. డాళింగ్
33. రక్తచందనం
34. నా జీవితం నీ కౌగిలిలో...
35. మయసభ
36. లక్ష్యం
37. అపూర్వ
38. సాహసమే ఆమె ఊపిరి
39. సెప్టెంబర్ 17, 1985
40. చిక్కలేదు చిన్నదాని ఆచూకి
41. పరిచయం
42. మూడోమనిషి
43. ప్రేమకు పెట్టుబడి కావాలి
44. ముగ్ధ
45. సంకల్పం
46. జనవరి 5
47. సూపర్‌స్టార్
48. అనితరసాధ్యుడు
49. రివెంజ్
50. స్టార్‌వార్స్
51. లవర్
52. మేడ్ ఫర్ ఈచ్ అదర్
53. ఎర్ర సముద్రం
54. త్రినేత్రుడు
55. అశ్వభారతం
56. డియర్
57. సాహసి
58. విజేత
59. నేడే విడుదల
60. ఆక్రోశం
61. ఆరో రుద్రుడు
62. ఐశ్వర్యరాయ్ వర్సెస్ ఆకలి
63. మానవయజ్ఞం
64. స్త్రీ విజయం వెనుక పురుషుడు
65. అనూహ్యం
66. విజయం
67. ఆమె.. అతడు..ఆమె..
68. పెళ్ళికొడుకు లేచిపోయాడు...
69. రివర్స్‌గేర్
70. మోహిత
71. జీవాత్మ
72. కిడ్నాప్
73. యోధుడు
74. గోడ చాటు ముద్దు
75. ఈరోజు గడిస్తే చాలు
76. ఏకవ్యక్తి సైన్యం
77. పేపర్ కటింగ్
78. మొగలి బాకు
79. నిశీథి నియంత
80. వసంతం
81. ప్రేమ
82. త్రివేణి
83. బ్లాక్ అండ్ వైట్
84. ఛాలెంజ్
85. అజేయుడు
86. ది బెట్
87. సృష్టి
88. సంభవం
89. ప్రేమ యాత్ర
90. క్రాస్‌రోడ్స్
91. నైమిష
92. దేవుడు వర్సెస్ మానవుడు
93. ఆత్మాగమనం
94. అంతర్యుద్ధం
95. పెళ్ళిచూపులు

# సంభవం

THERE IS NO DEATH : THE STARS GO DOWN
TO RISE UPON SOME OTHER SHORE,
AND BRIGHT IN HEAVEN'S JEWELED CROWN,
THEY SHINE FOR EVER MORE.

- JOHN L. Mc Creery.

అనంత దిగంత విశ్వగోళం ఎదుట, యుగ యుగాలుగా, సంశోధిత నేత్రంతో నిల్చున్న, చరాచరజీవి మదిలో మెదుల్తున్న ఏకైక ప్రశ్న మృత్యువు...

యుగాంతాల చీకటిలాంటి మృత్యువుకు మూలం, ఉషాంతాల వెలుగులాంటి జనన బీజం... నిశ్శబ్ద, నిర్లిప్త, నిరామయ, నిష్కామ, నిష్కర్మ, సృష్టిలో, నిరంత, చిరంతన జ్వాలాతోరణం మృత్యువు!

గుహలో దివ్వె మాయమై పోవడమేనా మృత్యువు?

తటాల్మని హృదయ కవాటాలు మూసుకుపోవడమేనా మృత్యువు?

వెన్నముద్దలాంటి ఆత్మ, విభూతిపండులా మిగిలిపోవడమేనా మృత్యువు?

కదలిక, కలయిక స్తంభించి పోవడమేనా మృత్యువు?

ఏది మృత్యువుకు సిసలైన నిర్వచనం?

సుఖదుఃఖ సంకలిత జీవనపథంలో చివరి మజిలీయేనా మృత్యువు?

జాతస్య చధ్రువో మృత్యు అంటే అదేనా?

చరాచర జీవి భయపడే ఆ మృత్యువు తర్వాత... అంతా నిశ్శబ్ద శూన్యమేనా? ఆ శూన్యంలోంచి పుట్టే సృష్టి అంటే మృత్యువేనా?

సృష్టి ఉదయసంధ్యల్లాంటిది... ప్రభాత సంధ్య జననమైతే, ప్రాతస్సంధ్య మృత్యువని చెప్పే ఆర్షవాక్యంలో నిజమెంత?

ఒక మరణం వెనక మరొక జననం వుంటుందా?

యుగాంతం అంటే ఏమిటి? జననమా? మరణమా? రెండు కలగలిసిన నీరవ నిశ్శబ్దమా?

ఆ నిశ్శబ్దంలోంచి జనించే జీవి, కోల్పోతున్నది ప్రాణాన్నా? ఆత్మనా?

ప్రాణం అంటే జలపాతం లాంటి చైతన్యం...

ఆత్మ అంటే ఆ చైతన్యాన్ని నిలకడగా నిలిపే అంతులేని వెలుగు!

అగాధంలాంటి చైతన్యంలోంచి, అంతులేని వెలుగులోంచి, అనంత ప్రయాణం చేస్తున్న మనిషికి పరమపదం మృత్యువేనా?

కాదు...

మృత్యువు, మనిషి మనుగడకు ఒక ముసుగు మాత్రమేనని ఉద్ఘోషించే భారతీయ తత్త్వధోరణి నమ్ముతున్న పునర్జన్మ ఉందా?

పునర్జన్మ ఒక నిజమా? ఒక నమ్మకమా? ఒక భ్రమా? ఆశావాదమా?

పునర్జన్మల పేరిట జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఏ నిజాలకు బీజాలు?

ఆత్మ తనను తాను సృష్టించుకున్న పునఃసృష్టే పునర్జన్మ అయితే భౌతిక శరీరం మాటేమిటి?

మృత్యువు హరించేది ఆత్మనా? శరీరాన్నా?

పునర్జన్మ రూపంలో ఆత్మ బ్రతుకుతున్నప్పుడు, ఆత్మకు ఆవాహన కేంద్రమైన శరీరం ఎందుకు ఛిద్రమవుతోంది?

మృత్యువంటే ఆత్మ, శరీరాలు మృగ్యమైపోవడమేనా?

యుగాదిగా ప్రాణజగతి ముందున్న జవాబుల్లేని ప్రశ్నలివి.

జనన మరణాలు, సృష్టి చక్రంలో కేంద్రబిందువులయినప్పుడు, ఆ రెంటిని నడిపే విశ్వశక్తి మూలం ఏది?

అదృశ్యశక్తా? విజ్ఞానశక్తా?

అనాదిగా అదృశ్య శక్తికి, శాస్త్రశక్తికి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతూనే వుంది.

రైలు పట్టాలలాంటి రెండు శక్తుల్ని నమ్మే వ్యక్తుల మధ్య పోరాటం జరుగుతూనే వుంది.

మృత్యువును జయించడానికి జరిగే ఈ అనంతసమరంలో విజయం వరించేదెవరికి?

నిజానికి మనిషి మృత్యువును జయించే రోజొస్తుందా?

ఒక్కసారి శాస్త్రీయంగా, ఆధ్యాత్మికంగా జరుగుతున్న వాదవివాదాల్ని విశ్లేషిస్తే ఆశావాదాన్ని నమ్మి మృత్యువును జయించడానికి జరుగుతున్న ఈ అహరహం యుద్ధంలో...

విజేత ఎవరు?

నిలకడగా నిలిచిపోయే మానవ కంకాళం, చైతన్యంతో నిలిచి, నడిచే అద్భుత క్షణాల కోసం అనునిత్యం కృషి చేస్తున్న శాస్త్రజ్ఞుల కృషి ఫలిస్తే?

సంభవామి యుగే యుగేకి శాస్త్రీయ రూపకల్పన జరిగే క్షణాలు ఆసన్నమయితే...?!

* * * * *

"శ్రుతులలోని కఠాశ్రుతిలో మానవశరీరాన్ని 'స్థూలశరీరంగా' అభివర్ణించారు. ఇందులో గల మంత్రాల్లో ఒక మంత్రంలో 'పురమేకాదశ ద్వారమ్' అనే మంత్రంలో ఈ స్థూల మానవ శరీరం పదకొండు ద్వారాలు గల పట్టణంగా చెప్పబడింది. రెండు కళ్ళు, రెండు చెవులు, రెండు నాసికా రంధ్రాలు, ఒక నోరు, ఒక మూర్ధస్థానము అనగా బ్రహ్మరంధ్రం, ఒక నాభిస్థానం, రెండు మలమూత్ర విసర్జన స్థానములు, కలిసి మొత్తం పదకొండు ద్వారాలు. ఈ ద్వారాల్లో అపాయుద్వారము (మల విసర్జన స్థానం) నుండి ప్రాణాలను కోల్పోయే జీవుడు నరకంలోకి వెళ్తాడు. ఉపస్థద్వారం (రేతో విసర్జన స్థానం) నుండి

వెడలిన జీవుడు కామాతురములగు పిచ్చుకలు, పావురములు మున్నగు జన్మములను పొందుతాడు. నాభి ద్వారము నుండి వెడలిన జీవుడు ప్రేత శరీరమును, ముఖద్వారము నుండి వెడలిన జీవుడు... అన్నాసక్తులగు ప్రాణుల శరీరమును పొందుతాడు. శ్రోత్ర ద్వారము నుండి వెడలిన జీవుడు గంధర్వ లోకాన్ని, కుడికంటి నుండి వెడలిన జీవుడు సూర్యలోకాన్ని, ఎడమ కంటి నుండి వెడలిన జీవుడు చంద్ర లోకాన్ని, మూర్ధ ద్వారమున వెడలిన జీవుడు సత్యబ్రహ్మ లోకాల్ని పొందుతాడు" చెప్పటం ఆపి యాభై అయిదేళ్ళ ప్రొఫెసర్ బ్రహ్మ కళ్ళద్దాల్ని సవరించుకుని తన ఎదురుగా కూర్చున్న నలుగురు స్టూడెంట్స్ వేపు చూశాడు. దాదాపు ముప్ఫై ఏళ్లపాటు రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాలలో వివిధ హోదాల్లో ఉద్యోగం చేసిన సత్యబ్రహ్మ, ఇంకో మూడేళ్ళలో రిటైరవ బోతున్నాడు.

తెల్లటి పంచె, లాల్చీ, తెల్లటి శరీరపు ఛాయలో విలక్షణంగా కనిపిస్తున్న ప్రొఫెసర్ సత్యబ్రహ్మ కళ్ళల్లోకి చూస్తున్నారు ఆ స్టూడెంట్స్ నలుగురు.

వాళ్ళల్లో ఇద్దరు ఆర్కియాలజీ స్టూడెంట్స్, మరో ఇద్దరు ఫిలాసఫీ స్టూడెంట్స్... వాళ్ళు తమ డాక్టరేట్‌కి సంబంధించి సేకరిస్తున్న వివిధ అంశాలకు సంబంధించి సత్యబ్రహ్మను కలవడానికొచ్చారు.

"శరీరం మరణించినా, మృత్యువు మరణించదని అంటారు... నిజమేనా?" ఆ ప్రశ్న వేసిన అమ్మాయి పేరు దిశ. నల్లగా, విశాలమైన నుదురుతో, అంతలేసి కళ్ళతో సన్నగా, పొడవుగా, ఆకర్షణీయమైన చూపులతో కనిపించే దిశను కళ్ళద్దాలలోంచి చూసి నవ్వాడు సత్యబ్రహ్మ.

"నీ ప్రశ్నలన్నీ జీవులకు, ఆత్మలకు సంబంధించినవే ఉంటున్నాయి... ఆత్మలంటే అంత ఇష్టమా నీకు?" గంభీరంగా వుంది సత్యబ్రహ్మ స్వరం.

"ఆత్మలంటే నాకిష్టమో కాదో నేను చెప్పలేను సార్! కానీ మృత్యువంటే నాకిష్టం" నిశ్శబ్దంగా వున్న ఆ గదిలో దిశ నోటిలోంచి వచ్చిన ఆ మాటకు మిగతా విద్యార్థులు ఉలిక్కిపడి ఆమెవైపు చూశారు.

సత్యబ్రహ్మ భ్రుకుటి ఎందుకో ఒక్కక్షణం ముడిపడింది. అతని పెదాల మీద చిన్న చిరునవ్వు కదలాడిందో క్షణం.

తిరిగి చెప్పడం ప్రారంభించాడు సత్యబ్రహ్మ.

"చూడు బేబీ! శ్వేతాశ్వతరోపనిషత్‌లో 'జీవుడి'ని ఈ విధంగా నిర్వ చించారు–

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1356**

* * *

**Read other books by Suryadevara Rammohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409**